## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 4 | బుధవారం, ఏప్రిల్ 3, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల : 2


## 99 మార్కులు తెచ్చుకున్న విద్యార్థి పరీక్షలకు భయపడుతాడా?: సీఎం జగన్




వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాల్లో వైఎస్సార్‌సీపీ గెలవబోతుంది. ఎక్కడా ఒక్క సీటు కూడా తగ్గేందుకు వీలు లేదు.. డబుల్ సెంచరీ కొట్టేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.. మీరంతా కూడా సిద్ధమేనా' అంటూ మదనపల్లెలో 'మేమంతా సిద్ధం' బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు మదనపల్లెలో కనిపిస్తున్న ప్రజాభిమానం.. జనసముద్రంలా తలపిస్తోందన్నారు సీఎం జగన్. పేదల వ్యతిరేకులను, పెత్తందారులను, ప్రతిపక్ష కూటమిని ఓడించాలన్న సంకల్పంతో తరలివచ్చిన సమరయోధుల సముద్రంలా కనిపిస్తుందని తెలిపారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే మరో ఆరు వారాల్లో జరగబోయే కురుసంగ్రామంలో పేదల పక్షాన, పేదల భవిష్యత్తు కోసం భవిష్యత్తులో గొప్ప విజయం కళ్ల ఎదుటే కనిపిస్తుందన్నారు. మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో ప్రజాభిమానం పోటెత్తింది. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర ఆరోరోజు దిగ్విజయంగా సాగుతోంది. మంగళవారం చిత్తూరు జిల్లాలో దారిపోడవునా సీఎం జగన్‌కు జనం నీరాజనాలు పలికారు. 'మేమంతా సిద్ధం'లో భాగంగా మదనపల్లి బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశామని.. 99 శాతం వాగ్దానాలు నెరవేర్చి ఓట్లు అడుగుతున్నామని



చెప్పారు ఇంటింటికి మంచి చేశామని, ప్రతి గ్రామానికి మంచి చేశామని.. ఆ మంచిని ప్రతి గడపకు వివరించి ఓట్లు అడుగుతన్నామని తెలిపారు. అధికారం కోసం గుంపులుగా తోడేళ్లుగా జెండాలు జత కట్టి అబద్ధాలతో వస్తున్నారని ప్రతిపక్ష కూటమిని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే దమ్ము, ధైర్యం ఏ ఒక్కరికీ లేదని దుయ్యబట్టారు. ఒక్కడిపై ఎంతమంది దాడి చేస్తున్నారో చూడాలని అన్నారు.

## పెన్షన్ కోసం సచివాలయాలకు రమ్మనడం సరికాదు: చంద్రబాబు



**వాలంటీర్లను పెన్షన్ల పంపిణీకి దూరంగా ఉండాలన్న ఈసీ**

**సచివాలయాల ద్వారా పెన్షన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు**

**వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడతారన్న చంద్రబాబు**

**మండే ఎండల్లో వారిని సచివాలయాలకు తిప్పించుకోవడం మానవత్వం కాదని హితవు**

ఏపీలో వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే పెన్షన్లు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. తన లేఖ ప్రతిని ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. "ఏపీలో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి వాతావరణంలో వృద్ధులను, దివ్యాంగులను, ఇతర పెన్షన్ లబ్ధిదారులను మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామ/వార్డు సచివాలయాల చుట్టూ తిప్పించుకోవడం మానవత్వం అనిపించుకోదు" అని చంద్రబాబు ట్వీట్ చేశారు. అందుకే పెన్షన్లను ఇంటి వద్దకే తెచ్చి ఇచ్చే ఏర్పాట్లు చేసేలా రాష్ట్ర సీఎస్ కు సూచించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ భారత ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశానని వెల్లడించారు.

## దానం నాగేందర్‌ను గెలిపించడమే మా బాధ్యత: కోమటిరెడ్డి

హైదరాబాద్: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పుకొచ్చారు. బీఆర్ ఎస్‌ది కుటుంబ పాలన అని అన్నారు. ఇదే సమయంలో కేంద్ర మంత్రిగా ఉండి సికింద్రాబాద్‌కు కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నిం చారు. సికింద్రాబాద్ ఎంపీగా దానం నాగేందర్‌ను గెలిపించడమే మా బాధ్యత అని వ్యాఖ్యలు చేశారు. కాగా, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంగళవారం తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాటుపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ..'సభకు 10 లక్షల మందిని తరలిస్తాం. ఏప్రిల్ ఎనిమిదో తేదీన నాంపల్లిలో ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి మీటింగ్ ఉంటుంది. బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. భువనగిరి, నల్లగొండలో ఖచ్చితంగా గెలుస్తాం. సికింద్రాబాద్‌లో కూడా దానం నాగేందర్‌ను గెలిపిస్తాం. దానం గెలుపు బాధ్యత మాదే. తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా ఈసారి గెలిచాం. బీఆర్ఎస్ పార్టీది కుటుంబ పాలన. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలకు అర్థం లేదు. కేసీఆర్ చేసిన పాపాలకు వర్షాలు కూడా పడటం లేదు. కేసీఆర్ కేబుల్ బ్రిడ్జ్ వేసి హైదరాబాద్ అభివృద్ధి అంటున్నాడు. 40వేల కోట్లతో మూసి ప్రాజెక్ట్‌ను ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తాం. కేంద్రమంత్రిగా ఉండి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదు.



ఎలాంటి అభివృద్ధి చేయలేదు. కిషన్ రెడ్డి మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నాడు. అది సాధ్యం కాదు. కాంగ్రెస్ కచ్చితంగా 14 సీట్లు గెలుస్తుంది' అని కామెంట్స్ చేశారు. ఇక, దానం నాగేందర్ మాట్లాడుతూ..'సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి కోమటిరెడ్డి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాను. రాబోయే ఎన్నికల్లో నేను గెలవడానికి అందరి సహకారం కావాలి. తుక్కుగూడ సభ విజయవంతం చేయడానికి సమావేశమయ్యాం' అని వ్యాఖ్యలు చేశారు.

## నీటిని విడుదల చేయకపోతే ఉద్యమం చేస్తాం: హరీశ్‌రావు

సిద్దిపేట: రాష్ట్ర ప్రభుత్వం కరువు నివారించే ప్రయత్నం చేయకుండా.. రైతులకు అపాయం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. కేసీఆర్ పొలం బాట పట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మేల్కొందన్నారు. ఆయన సిద్దిపేట కలెక్టరేట్‌లో మాట్లాడారు. 'నాడు ఉద్యమాల ద్వారా మెల్కొంది బీఆర్ఎస్. కేసీఆర్ పర్యటన తర్వాత నిన్న(సోమవారం) నీటిని విడుదల చేశారు. బీఆర్ఎస్ పార్టీ పోరాటం వల్లనే ప్రభుత్వం నీటిని విడుదల చేసింది. పంటలు నష్టపోయిన రైతులకు రూ. 25 వేల నష్ట పరిహారం అందించాలి.100 రోజుల్లో అమలు చేస్తామని రైతులకు అనేక హామీలు ఇచ్చారు. డిసెంబరు 9 నాడు రుణమాఫీ చేస్తామని చేయలేదు. అన్ని పంటలకు రూ. 500 బోనస్ ఇచ్చి కొనాలని డిమాండ్ చేస్తున్నాం. అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్యాయం చేస్తుంది. ...బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షమే.. భారత రైతు సమితి. కాంగ్రెస్ ప్రభుత్వం అభద్రతా భావంలో ఉంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువు. కూడవెల్లి వాగులోకి తక్షణమే నీటిని విడుదల చేయాలి. 24 గంటల్లో కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం. లో వోల్టేజీ కరెంట్ వల్ల మోటార్లు కాలిపోతున్నాయి. ..బీఆర్ఎస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు.కాంగ్రెస్ పార్టీ వచ్చినంక నీళ్లు తగ్గినయి, కన్నీళ్లు పెరిగినాయి. కాంగ్రెస్ పార్టీకి రైతుల కష్టాలు



పట్టవు. రైతులను పరామర్శించేందుకు సీఎంకు, మంత్రులకు తీరిక లేదా?. బీఆర్ఎస్ పార్టీ రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంది' అని హరీశ్‌రావు అన్నారు.

## సుర్రుమన్న సూరీడు



**పగలు భగభగలు..రాత్రి ఉక్కపోత**


**సోమవారం జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు**

**మియాపూర్‌లో 41.7 డిగ్రీలు, కందుకూరులో 41.6 డిగ్రీలు నమోదు**

హైదరాబాద్: ఎండలు భగ్గున మండుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటలకే సూరీడు నిప్పులు కక్కతున్నాడు. మధ్యాహ్నం వేళ బయటికి వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. తాజాగా సోమవారం మియాపూర్‌లో అత్యధికంగా 41.7 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమో దు కాగా, కందుకూరు, చందానగర్, నాగోల్‌లో 41.6 డిగ్రీలు, చిలుకూరు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో 41.5 డిగ్రీలు, ఇబ్రహీంపట్నంలో 41.5, డిగ్రీలు, షాబాద్, రాచలూరు, అత్తాపూర్ తదితర మండలాల్లో 41.4 డిగ్రీల ఉష్ణోగ్రతల చొప్పున రికార్డు అయ్యాయి. మిగిలిన ప్రాంతాల్లో 40 నుం చి 40.9 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భగ్గున మండుతున్న ఎండలకు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు రోజంతా ఆన్‌లో ఉండటం, సామర్థ్యానికి మించి విద్యుత్ వినియోగిస్తుండటంతో సబ్‌స్టేషన్లలోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు హీటెక్కుతున్నాయి. ఫీడర్లు ట్రిప్పవుతుండటంతో పాటు కండకర్లు, ఇన్సులేటర్లు వేడికి పేలిపోతున్నాయి. ముఖ్యంగా సాయంత్రం ఐదు నుంచి రాత్రి తొమ్మిది గంటల మధ్య అత్యధిక డిమాండ్ నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తుంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో గత ఏడాది ఏప్రిల్ 1న 2954 మెగావాట్లు నమోదు కాగా, తాజాగా సోమవారం ఏకంగా 3738 మెగావాట్ల విద్యుత్ వినియోగం నమోదైంది.

## కోర్టుకెళ్తా.. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై కేటీఆర్ సీరియస్

హైదరాబాద్: రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తన పాత్రపై వస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సీరియస్‌గా స్పందించారు. ఆ ఆరోపణలకు ఖండించిన ఆయన.. లీగల్ యాక్షన్‌కు సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. "నాపై ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన ఇద్దరు కాంగ్రెస్ నేతలు, ఓ మంత్రిపై కోర్టుకు వెళ్తా. న్యాయపరంగా నాపై చేస్తున్న అబద్ధపు ఆరోపణలు ఎదుర్కొంటా. సిగ్గులేకుండా ఇలాంటి అర్థరహిత, ఆధారాల్లేని ఆరోపణలు చేసినందుకు క్షమాపణలు అయినా తెలియజేయాలి. లేదంటే.. లీగల్‌గా చర్యలకు ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి. అలాగే.. వాస్తవాలు తెలుసుకోకుండా ఈ వార్తను ప్రచురించిన వార్త సంస్థలకు కూడా నోటీసులు ఇస్తాం" అని కేటీఆర్ తెలిపారు.



## ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి

జన సముద్రం న్యూస్ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 2 ఈ రోజు అనగా 02.04.2024 వ తేది నాడు ఏలూరు పట్టణములో జిల్లా పరిషత్ సెంటర్ నుండి ఏలూరు జిల్లా కలెక్టర్ వే ప్రసన్న వెంకటేష్ ఐఏఎస్ ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు పోలీస్ సిబ్బంది మరియు సాయుధ దళాలతో ఏలూరు పట్టణంలో రానున్న ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుట కొరకు ప్రజలకు భరోసా కల్పించే నిమిత్తం ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించినారు ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా, పక్షపాతాలు లేకుండా ప్రలోభాలకు గురి కాకుండా రాజ్యాంగం ద్వారా సంక్రమించినటువంటి ఓటు హక్కును వినియోగించుకోవాలి అని ఏలూరు జిల్లా కలెక్టర్ గారు వెల్లడి. ఏలూరు పట్టణంలో పోలీసు, రెవెన్యూ మరియు సాయుధ దళాల అధికారులతో కవాతు మరియు ఓటర్ల అవగాహన ర్యాలీ లో పాల్గొన్న ఏలూరు జిల్లా యంత్రాంగం. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఐఏయస్ గారు , జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపియస్ గారు మాట్లాడుతూ ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు, ప్రశాంత ఎన్నికలే లక్ష్యం. జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాల తో పోలీసుల కవాతు ను నిర్వహిస్తూ ప్రజలకు ధైర్యాన్ని మరియు భరోసాను కల్పించినారు ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని, సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించా



రన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ గారు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉన్నతాధికారులు డిఎస్పీ ఇ శ్రీనివాసులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఏలూరు 1,2%ద%4 టౌన్ ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్ , ప్రభాకర్ రావు వి. వెంకటేశ్వరరావు అర్. ఐ పవన్ కుమార్ ఎస్ఐ లక్ష్మణ్ బాబు, సాదిక్, ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు

# స్టీల్ ప్లాంట్ అమ్మేస్తున్న బిజెపిని దాని మిత్రపక్షాలను ఓడిరచండి

## ఉక్కు పరిరక్షణ పోరాట నాయకులు పిలుపు

జనసముద్రం న్యూస్,అర్టిసికంప్లెక్స్,విశాఖపట్నం,ఏప్రిల్2, విశాఖ స్టీల్ ప్లాంట్ను అమ్మేస్తున్న మోడీ, బిజెపికి సహకరిస్తున్న , టీడీపీ, జనసేన పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ జెఎసి నాయకులు కార్మికవర్గానికి, విశాఖ ప్రజలకు పిలుపు నిచ్చారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న దీక్షా శిభిరం ఏప్రిల్ 2నాటికి మూడేళ్ళు పూర్తి అయింది. ఈ సందర్భంగా పోరాట కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్ష చేపట్టింది. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ అధ్యక్షత వహించిన ఈ ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి, జేఏసీ ఛైర్మన్ మరడాన జగ్గు నాయుడు, ఐ.యన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి, జేఏసీ ఛైర్మన్ మంత్రి రాజశేఖర్, ఏఐటీయూసీ స్టీల్ గుర్తింపు యూనియన్ నాయకులు ఆదినారాయణ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడేళ్ళ క్రితం జనవరిలో విశాఖ స్టీల్ ప్లాంట్ను అమ్మేస్తామని చేసిన ప్రకటనను స్టీల్ కార్మికులతో పాటు ఆంధ్రరాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేసారన్నారు. అయినా మోడీ ప్రభుత్వం దిగి రాకపోవటంతో ఏప్రిల్ 2న జీవీఎంసీ వద్ద దీక్షా శిభిరాన్ని ప్రారంభించమన్నారు. ఈ శిభిరంలో ఆటో, ముఠా, తోపుడుబండ్లు, బిల్డింగ్, ఇంటిపనివారలు, స్కీం వర్కర్లు, మున్సిపల్ వంటి అనేక మంది అసంఘటితరంగ కార్మికులతో పాటు మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థి, యువజన, మహిళా, ఎస్సి, ఎస్టి, మైనార్టీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని మూడేళ్ళపాటు విజయవంతంగా నడిపినందుకు అభినందనలు తెలిపారు. ఈ దీక్షా శిభిరం విజయవంతంగా నిర్వహించడం వలన స్టీల్ప్లాంట్ ఉద్యోగులు ఉత్పత్తికి ఆటంకాలు కల్పించకుండా తమ ఉక్కు సంకల్ప పోరాటాన్ని మరింత పట్టుదలగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. స్టీల్ప్లాంట్ను అమ్మేస్తామని చెప్పిన ప్రభుత్వం ఈ మూడేళ్ళలో ఒక్క అంగుళం కూడా అమ్మలేకపోయిందంటే అది తెలుగు ప్రజల పోరాట ఫలితమేనన్నారు. అనేక రూపాల్లో జెఎసి నిర్వహించిన ఉద్యమాలలో



ప్రత్యక్షంగా, పరోక్షంగానూ విశాఖ ప్రజలు పాల్గొని విజయవంతం చేసారన్నారు. విశాఖ స్టీల్ప్లాంట్ను అమ్మేస్తున్న మోడీ, బిజెపితో రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు పొత్తుపెట్టుకోవడం, వైసిపి చాపక్రిందనీరులా బిజెపికి సహకరించడం దురదృష్టకరమన్నారు. 2024 మే 13న లోక్సభ, రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరుగుతున్నాయని ఈ ఎన్నికల్లో స్టీల్ప్లాంట్ పరిరక్షణకోసం నిలబడే పార్టీలను గెలుపించుకోవాలని, రాష్ట్రానికి ద్రోహం చేసే బిజెపికి, దాని సహకరిస్తున్న టిడిపి, వైసిపి, జనసేన పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టిన దొంగలు రాష్ట్రంలో పోటీచేస్తున్నారని, వీరిని చిత్తుగా ఓడిరచి ప్రజాస్వామ్యాన్ని, ప్రభుత్వరంగాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు మన్మధరావు, పడాల రమణ, వామనమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శులు పి.మణి, ఎఐసిటియు జిల్లా కార్యదర్శి శంకరరావు, సిఎఫ్టియుఐ జిల్లా నాయకులు లక్ష్మి, సరేష్, సిఐటియు నాయకులు జి అప్పలరాజు, ఎం.సుబ్బారావు, కె.వి.పి.చంద్రమౌళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలు నీరు లేక ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవాలి

## రైతు సంఘాల నాయకులు వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 2.సాగునీరు అందక ఎండిన పంట పొలాల్లో బైక్, సైకిళ్ల నడిపి అన్నదాతలు నిరసన..లిసాగునీటి కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా..ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించండి.. నష్టపోయిన రైతులు,కౌలు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి..ఏలూరు రూరల్ (మల్కాపురం) ఏప్రిల్ 2:సాగునీరు అందక ఎండిన పంట పొలాలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు రూరల్ మండలం మల్కాపురంలో అన్నదాతలు బైకు సైకిళ్ళు నడిపి నిరసన వ్యక్తం చేశారు. ఎండిన వరి దుబ్బులతో రైతులు, కౌలు రైతులు మంగళవారం ధర్నా చేపట్టారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పంటలు ఎండిపోయి నష్టపోతున్నామంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీరు అందించి పంటలు కాపాడాలని, నష్టపోయిన రైతులకు కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల రోజులుగా సాగునీరు అందక పంట ఎండిపోతున్నా జల వనరుల శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. ఎకరాకు రూ.40 వేలకు పైగా అన్నదాతలు పెట్టుబడి పెట్టారని చెప్పారు. కష్టపడి సాగు చేసిన పంట కళ్ళ ఎదుటే ఎండిపోవడంతో ఆత్మహత్యలే గత్యంతరం అంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నా పట్టించుకునే దిక్కు లేదన్నారు. జిల్లా కలెక్టరేట్ కు కూత వేటు దూరంలో ఉన్న మల్కాపురంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నా జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ, జలవనుల శాఖ అధికారులు సాగునీరు సమస్యపై దృష్టి సారించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యుద్ధ ప్రాతిపదికన సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



పంట ఎండిపోయి నష్టపోయిన రైతులకు, కౌలు రైతులకు మస్త పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రబీకి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని చెప్పి పంట ఈనిక దశలో నీరు అందించకపోవడం ప్రభుత్వం, అధికారుల వైఫల్యమని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్నదాతలను ఆదుకోకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రైతులు గొర్రెల సాంబశివరావు, బత్తుల అప్పారావు, తాటికొండ నరేంద్ర మాట్లాడుతూ గత నెల రోజులుగా సాగునీరు అందక వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన పంటలు ఎండిపోతున్నాయని నష్టపోయిన రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రాల శోభన్ బాబు, ఆదాడ దుర్గారావు, గుర్రాల ఏడుకొండలు, లావేటి గోవిందు,ఇ.శివన్నారాయణ,కె. అమ్మి నాయుడు, పుట్టి రాంబాబు, లంకా పండు,నెరుసు అప్పారావు, కె.రంగారావు తదితరులు పాల్గొన్నారు.





## సమన్వయంతో పని చేస్తూ మంచి ఫలితాలు సాధిద్దాం. మలేరియా అధికారి . గోవిందరావు వెల్లడి డబ్బులు కట్టాలి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 2అనేక జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులోను, అంటువ్యాధుల నిర్మూలలోనూ ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు పాత్ర చాలా కీలకమని, సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు సాధించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు ఆశా డే సందర్భంగా స్థానిక ఏలూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన పవర్ పేట, చాటపర్రు లో జరుగుచున్న ఆశా డే కార్యక్రమం పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు వడదెబ్బ మరియు ఇతర అంటువ్యాధులకి గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి ఆరోగ్య,ఆశా కార్యకర్తలు తమ ఇంటింటి గృహ దర్శనాలలో ప్రజలకు వడదెబ్బ గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి నివారణ మార్గాల గురించి చెప్పాలని అలాగే అనేక జాతీయ కార్యక్రమం అయిన తల్లీ బిడ్డ సంరక్షణ,వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రంలోనూ దోమల ద్వారా వచ్చే వ్యాధులైన డెంగు మలేరియా నిర్మూలన కార్యక్రమంలోనూ ఆశా, ఆరోగ్య, కార్యకర్తలు సేవలు అభినందనీయమని అలాగే వైరల్ జ్వరాల పట్ల, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ప్రతి ఇంటికి సందర్శించి ఆరోగ్య సూత్రాలు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు , జిల్లా మాస్ మీడియా అధికారి నాగరత్నం మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన వెంటనే నమోదు చేసుకోవాలని గర్భిణీ స్త్రీ కి అవసరమైన వైద్య సేవలు అందించాలని గర్భిణీ స్త్రీ రక్తహీనతతో బాధపడకుండా తగు సూచనలు ఇవ్వాలని , గర్భస్థ పిండ నిర్ధారణ పరీక్షలు నేరమని ( )సూచించారు, ఆడపిల్లలను సంరక్షించు – ఆడపిల్లలను చదివించు, బేటి బచావో –భేటీ పడావో నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పవరపేట వైద్యాధి కారి డాక్టర్ గౌతమ్– సీతామహాలక్ష్మీ హెల్త్ సూపర్వైజర్ , ఝాన్సీ, జి.శ్రీనివాసరావు హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## బోదిలవీడు గ్రామంలో జరిగిన "బాబు ఘూరిటీ భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమం

జనసముద్రంన్యూస్,ఏప్రిల్ 2,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం . మండలంలోని బోదిలవీడు గ్రామంలో నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు బాబు ఘూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఏప్రిల్ 2 అనగా మంగళవారం బోట్లగుంట శ్రీనివాసరావు నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలలోఇంటింటికి తిరిగి ప్రజలకు రేపటి రోజున తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమలుకాబోయే ఆరు పథకాలు గురించి వివరించారు. అలాగే మన మాచర్ల శాసనసభ్యులుగా జూలకంటి బ్రహ్మానందరెడ్డిని గెలిపించి మన పలనాడు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోదామని తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయబోయే లావు శ్రీకృష్ణదేవరాయులని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని తెలిపారు. రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలందరికీ అందరికీ మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందలపు లక్ష్మయ్య, మందలపు కాశయ్య , పయ్యవుల శివయ్య , అడుసుమల్లి వెంగటి , బెల్లంకొండ మురళి , మందలపు నవీన్ , మందలపు చిన్నరంగారావు , లక్కపోగు దానం , బుల్లెద్దుల బండోడు , లక్కపోగు సరవయ్య , మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటూరి వ్యాఖ్యలను ఖండించిన వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షుడు sk రఫీ



కందుకూరు జనసముద్రం న్యూస్కందుకూరు :నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి లోకల్ నాన్ లోకల్ అవసరం లేదు అభివృద్ధి చేయడమే ప్రజలకు కావల్సింది ,కనిగిరిలో బుర్ర మధుసూదన్ యాదవ్ గారిని అక్కడి ప్రజలు వద్దని చెప్పలేదు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కందుకూరు నియోజకవర్గాన్ని బీసీకి ఇవ్వాలని ఆలోచనతో బుర్ర మధుసూదన్ యాదవ్ గారిని ఇక్కడ పంపించడం జరిగింది ,అవినీతి, అక్రమాలకు, దోపిడీలకు పెట్టింది పేరు తెలుగుదేశం పార్టీ, కందుకూరు నియోజకవర్గంలో ఎవరిని అడిగినా తెలుగుదేశం పార్టీ నాయకులు గురించి వాళ్లు చేసిన అరాచకాల గురించి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు,రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూసి రాష్ట్ర ప్రజలు మరల జగన్ మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి గా కందుకూరు నియోజకవర్గంలో బుర్ర మధుసూదన్ యాదవ్ గారిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు



## బాబాయ్ కి తోడుగా... చిన్నమ్మకు నీడగా...నీరాజనాలు పడుతున్న పల్నాడు ప్రజలు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల మండలం.మాచర్ల నియోజకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి ల ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. బ్రహ్మారెడ్డికి తోడుగా ఆయన భార్య శోభారాణి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డిలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో అడుగుపెట్టిన దగ్గర నుండి బ్రహ్మారెడ్డి సతీమణికి ప్రజలు పూలతో స్వాగతం పలికారు. పిన్ని ,అక్క అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకున్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో బ్రహ్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆమె చేతిలో చేయి వేసి చెబుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రెంటచింతల మండల కేంద్రంలో మంగళవారం ఉదయం సైతం ఇంటింటికి బ్రహ్మన్న పేరుతో ప్రతి గడపను పలకరిస్తూ సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. గౌతమ్ రెడ్డి యువతను కుశల ప్రశ్నలు వేస్తూ యువతకు భరోసా రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని పల్నాడు ప్రాంతం సశ్యామలంగా మారాలంటే ఎత్తిపోతల పథకాలు పూర్తయి బీడు భూముల్లో సాగర్ జలాలు పారాలంటే యువత టిడిపికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎండలను సైతం లెక్కచేయకుండా పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జూలకంటి బ్రహ్మారెడ్డి కుటుంబ సభ్యులకు జేజేలు పలుకుతూ వారి వెంట నడిచారు. ప్రజల్లో ఉన్న ఉత్సాహాన్ని గమనిస్తుంటే రెంటచింతల మండలంలో భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని గౌతమ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పింఛన్ ఇవ్వకుండా ఆపేసిన చంద్రబాబుకు త్వరలో అవ్వ తాతలు బుద్ధి చెబుతాం అంటున్నారు

చిట్వేలి జనసముద్రం ఏప్రిల్ 2 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలోని 60 సంవత్సరాల దాటిన పండుటాకులందరూ ఒకటో తేదీ కోసం ఎదురుచూస్తూ పింఛన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారు కానీ కొంతమంది స్వార్థపరులు చర్యలవల్ల పింఛన్ పంపిణీ చేయడానికి అవాంతరాలు ఏర్పడ్డాయి మమ్ముటికి నిమ్మగడ్డ ప్రసాద్ ఎలక్షన్ కమిషన్ ఆశ్రయించడం వల్ల వాలంటీర్ల ద్వారా పంపిణీ చేయడానికి కమిషన్ నిలుపుదల చేయడం జరిగింది ముసలి వారు మాట్లాడుతూపింఛన్ పంపిణీ తొందరగా జరగాలని తమకు ఆ పింఛనే జీవనాధారం అని



వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు వాలంటర్లు ప్రతినెలా ఒకటవ తేదీ మమ్మల్ని నిద్ర లేపి పింఛను ఇచ్చే వారిని ప్రస్తుతం ఆ పరిస్థితి లేని దాని వల్ల మాకు ఇబ్బందిగా ఉందని వారు తెలియజేశారు నిమ్మగడ్డ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు ప్రజలకు మేలు జరిగే విషయాలలో హుందాగా వ్యవహరించాలి కొన్ని లక్షల మంది పండు టాకులు ఇబ్బంది పడుతున్నారు దానికి కారణం ఎవరో ప్రజలు తెలుసుకోలేనంత అమాయకులు అయితే కాదు నేడు తెలుగుదేశం పార్టీ నాయకులు తొందరగా పింఛన్ పంపిణీ చేయాలని ఇది చాలా ఇబ్బందికరమని తెలియజేయడం ఆశ్చర్యంగా ఉందని సమాజ సేవకులు హెచ్చరిస్తున్నారు ఇంతకుముందు జరిగిన ఎలక్షన్ల ముందు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ ఉంటే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ఎలాంటి అధికారులకు ఫిర్యాదు చేయలేదని ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ ప్రజల శ్రేయస్సు ముఖ్యమని భావించి ఎవరికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు చర్యల వల్లే ఇంత కష్టం ప్రజలకు వచ్చిందని ఇది వాస్తవమని అయినప్పటికీ కూడా ప్రభుత్వం ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది కలగకుండా పింఛన్ పంపిణీ చేస్తుందని మండల వైస్ ఎంపీపీ చెవ్వు శ్రీనివాసరెడ్డి తెలియజేశారు కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నానా రాద్ధాంతం చేస్తున్నారని ప్రతిపక్షాల చేసిన తప్పుకు పాలక పక్షం బాధ్యత వహించాలా కానీ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవడంలో అధికారులు చొరవ చూపిస్తున్నారు అని అన్నారు



## రెంటచింతల లో జరిగిన "ఇంటింటికి జూలకంటి" కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల. "ఇంటింటికీ జూలకంటి"కార్యక్రమంలో భాగంగా 7వ రోజు రెంటచింతల పట్టణంలోని మెయిన్ బజార్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి జూలకంటి శోభారాణి మరియు యువ నాయకులు, బ్రహ్మారెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ ప్రచార కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మేము సిద్ధం సభకు బయలుదేరిన వైసీపీ పార్టీ నాయకులు అభిమానులు

చిట్వేలి జనసముద్రం ఏప్రిల్ 2

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మదనపల్లి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చిట్వేలి మండలం నుండి వైసీపీ మండల కన్వీనర్ శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు సంక్షేమ కార్యక్రమాల సృష్టికర్త పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు అనునిత్యం ప్రజా సేవ కోసం ఆలోచన చేసే వ్యక్తి ప్రతి కుటుంబంలోనూ సంక్షేమ కార్యక్రమాన్ని అందించిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికే చెందుతుందని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీతో సంబంధం లేకుండా ఆ పార్టీ వ్యక్తులకు కూడా రాత ఉంటే అందరికీ సంక్షేమ కార్యక్రమాల అందించి పేద ప్రజల ఆత్మబంధువుగా కీర్తించబడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన బహిరంగ సభకు కానీ విని ఎరిగిన రీతిలో చిట్వేలు మండలం నుండి స్పందన వస్తుందని దాదాపు వేలాది మంది బస్సులలోను వాహనాలలోనూ సొంత వాహనాలలోనూ బయలుదేరడం ఆయన మీద ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుంది తెలుగుదేశం ప్రభుత్వం పని నాకు కుట్ర కుతంత్రాల వల్ల నిరంతరం ఒకటవ తేదీ ఉదయం ఆరు గంటలకే పండుటాకుల ముసలివారికి పింఛను అందుతూ ఉండేది కానీ వారి పార్టీ సానుభూతిపరుడు నిమ్మగడ్డ ప్రసాద్ ఎలక్షన్ కమిషన్ దృష్టికి వాలంటీర్ల వ్యవస్థపై తప్పుడు సమాచారం ఎలక్షన్ కమిషన్కు సమర్పించడంతో కమిషన్ తీసుకున్న నిర్ణయం వల్ల ప్రభుత్వం వాలంటీర్లను పింఛను పంపిణీ నుండి తొలగించినది కానీ ప్రస్తుతం పింఛన్ పంపిణీ పై గగ్గోలు పెడుతూ ఉండడం ఎంతవరకు న్యాయమని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు బస్సు యాత్రకు బయలుదేరిన మండల నాయకులు రాష్ట్ర కనీస వేతనాలు అడ్వైజర్ బోర్డు మెంబర్ మలిశెట్టి వెంకటరమణ రాష్ట్ర ఫైనాన్స్ డైరెక్టర్ గుంటి వేద ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి యువ నాయకుడు భాస్కర్ రెడ్డి హజరత్ రెడ్డి కనక రాజా చందాసరి అనిల్ కాకి శంకరయ్య మోచర్ల నారాయణ చందాసరి శ్రీనివాసులు పంతగాని నరేష్ తదితరులు వెళ్లారు



## విజయవంతంగా జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమం





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 2,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని గ్రామ సచివాలయం వద్ద ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ శ్రీరామ్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ లక్ష్మీప్రసన్న మెడికల్ ఆఫీసర్, డాక్టర్ రేవతి ఈ ఎన్ టి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని చాలా చక్కగా వినియోగించుకున్నారన్నారు. విలేజ్ క్లినిక్ క్యాంపెయిన్ పూర్తి అయ్యే సమయానికి 210 ఓపీలు నమోదయ్యాయని తెలియజేశారు. వెల్దుర్తి మండల ప్రజలకు తాము ఎప్పుడు తమ బృందం అందుబాటులో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మరియు పి హెచ్ లు , నర్సులు, వెల్దుర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి: కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ గౌస్ మొహిద్దీన్

కందుకూరు జనసముద్రం న్యూస్కందుకూరు :మంగళవారం ఆయన కందుకూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ముస్లింలకు కందుకూరులో అసెంబ్లీ టికెట్ కేటాయించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించిన షర్మిలకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ఐదు మండలాల్లో వినూత్నంగా ప్రచార కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ భాష, గుడ్లూరు మండలపార్టీ అధ్యక్షుడు పి. శ్రీనివాసరాజు పాల్గొన్నారు



## అనంత లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తం

జన సముద్రం న్యూస్,02ఏప్రిల్, అనంతపురం.తెలుగుదేశం పార్టీ అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారికి చంద్ర దండు ప్రకాష్ నాయుడు గారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 35,36 డివిజన్ నుంచి వందల మంది చంద్ర దండు నాయకులు కార్యకర్తలు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పెద్దయెత్తున తరలి వచ్చి దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారికి ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమం లో 35,36 వ డివిజన్ లలో పలువురు వైఎస్సార్సీపీ పార్టీ నుంచి దగ్గుపాటి వెంకట ప్రసాద్ గారి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో చేరారు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు బుగ్గయ్య చౌదరి,%యశ్రీ% మురళి అనంతపురం అర్బన్ టౌన్ బ్యాంక్ చైర్మన్ , కూచి హరి, గంగా రామ్ కొనంకి,చంద్ర శేకర్ నాయుడు,దివాకర్ నాయుడు పాల్గొన్నారు.చంద్ర దండు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు అంజి,ఖాసిం,మోహన్,ఎర్రిస్వామి,చకల సీనా, చాకలి నరసింహులు,వెంకటేష్,పెద్దక్క,సువర్ణ

## ఓట్లు శాతం పెంచాలి డిపిఓ శ్రీనివాస్ విశ్వనాథ్ వెల్లడి

జన సముద్రం న్యూస్ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 2రైట్ అఫ్: ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ఓటింగ్ శాతం పెంచే లక్ష్యంగా జిల్లాలో కళాజాత కార్యక్రమాలు 92% శాతం ఓటింగ్ పెంచాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహనాఏలూరు : రానున్న ఎన్నికలలో జిల్లాలో ఓటింగ్ శాతం పెంచే లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. స్థానిక బస్సు స్టాండ్ ప్రాంగణంలో కీర్తన కల్చరల్ సొసైటీ కళాజాత బృందం ప్రయాణికులకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. సందర్భంగా కార్యక్రమానికి హాజరైన జిల్లా స్వీప్నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ 2019 సర్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో 79.77% పోలింగ్ నమోదు కాగా జిల్లాలో 83.75% నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో అత్యల్పంగా ఏలూరు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం 68.10%గా నమోదయ్యిందని, ఇది రాష్ట్ర అవేరేజ్ కన్నా తక్కువని గుర్తు చేసారు. జిల్లాలో 1743 పోలింగ్ కేంద్రాలు ఉంటే 409 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ శాతం రాష్ట్ర పోలింగ్ శాతం కన్నా తక్కువ ఓటింగ్ నమోదు అయ్యిందని అన్నారు. దీనికి ప్రధాన కారణం పట్టణ ప్రాంతాలలో ఉన్న ఎగువ శ్రేణి వర్గం, యువ ఓటర్లు పోలింగ్ ప్రక్రియలో తక్కువ భాగస్వామ్యం కావడమన్నారు. ఈ విషయాన్నీ దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికలలో 92% ఓటింగ్ శాతం పెంచే విదంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఓటర్స్ టర్న్ అవుట్ ప్రణాళికను ఆమోదించారని దానిలో భాగంగా జిల్లాలో అన్ని ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నామని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.



జిల్లా అంతా కీర్తన కల్చరల్ సొసైటీ ద్వారా కళాజాత కార్యక్రమాలు

పోలింగ్ శాతం పెంచాలని, ఏథికల్ ఓటింగ్ జరగాలని జిల్లా వ్యాప్తంగా కీర్తన కలరూరల్ సొసైటీ ద్వారా కళాజాత ఓటరు అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ఇప్పటికే ఎనిమిది లక్షల ఓటర్లను భాగస్వామ్యం చేస్తూ 1757 స్వీప్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఓటర్ల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు చెప్పట్టడం జరుగుతుందని, అలాగే అమ్మ పిలుస్తుంది అనే కార్యక్రమం ద్వారా దూర ప్రాంతాలలో ఉన్న ఓటర్లను పోలింగు రోజు స్వగ్రామానికి వచ్చే ఓటింగు వేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వినియోగంపై జరిగిన కళాజాత కార్యక్రమాన్ని ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు.

# కదం తొక్కిన కోటారెడ్డి నగర్

**ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తాం సంక్షేమ రాజ్యం తెచ్చుకుంటాం**

**బుర్రా మధుసూదన్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో మహిళలు యువత వ్యక్తం చేసిన అభిప్రాయం.**





కందుకూరు జనసముద్రం న్యూస్కందుకూరు : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ సచివాలయం 9వ వార్డు కోట రెడ్డి నగర్ లో ఈరోజు జరిగిన ఎన్నికల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బుర్రా మధుసూదన్ యాదవ్ కు స్థానిక యువత మహిళలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ దంపతులు ఇంటింటికి తిరుగుతూ యువత మహిళల ఆకాంక్షలు నెరవేరాలంటే ఉద్యోగ విప్లవం సృష్టించిన జగన్మోహన రెడ్డి మరలా తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావాలని అందుకు కందుకూరు నియోజకవర్గం బుర్ర మధుసూదన యాదవును అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వటానికి మార్గం సుగమం చేయాలని కోరారు. బుర్రా వెంకట సాయి ప్రచారంలో పాల్గొంటూ బడుగు బలహీన వర్గాలు మెచ్చిన బీసీ అభ్యర్థి అందరికి అందుబాటులో ఉండేవాడు శ్రమజీవులు కష్టం నష్టం తెలిసినవాడు బుర్రామధుసూదన్ యాదవ్ ను గెలిపించి కందుకూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.పెద్ద ఎత్తున మహిళలు బుర్రా సతీమణి లక్ష్మీ ని కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు రక్షణతో పాటు ఆర్థిక భరోసా కల్పించిన జగనన్న తిరిగి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని అందుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీ అభ్యర్థిగా బుర్రా మధుసూదన్ యాదవ్ ను, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయి రెడ్డి గారిని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మన ఎన్నికల గుర్తు ఫ్యాన్ అంటూ కలిసిన ప్రతి ఓటరుకు తెలియజేస్తూ ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ వైఎస్ఆర్సిపి నేతలు గణేశం గంగిరెడ్డి, వల్లూరి కోటేశ్వర రావు, చింతలపూడి సురేష్ కొచ్చర్ల చిరంజీవి చుండి ఈశ్వరరావు ద్రోణాదుల మణి బాబు ద్రోణాదుల మాలాద్రి చింతలపూడి సుధాకర్ కొచ్చర్ల వివేక్ కొణిజేటి శ్రీనివాసరావు, కొచ్చర్ల ఉమామహేశ్వరరావు,గళ్ళా వెంకటేశ్వర్లు, చనమాల కోటేశ్వరరావు, చీమకుర్తి కృష్ణారెడ్డి, రేణమాల అయ్యన్న డిసిహెచ్ మాలకొండయ్య, గేరా జైపాల్,షేక్ మస్తాన్వలి, షేక్ రహీం , నగళ్ళ నారయ్య, అమ్మనబోయిన మాధవరావు,రేణమాల మహేష్, షేక్ హమీద్, తలపనేని గోపి జిల్లెలమూడి కోటేశ్వరరావు, షేక్ ముజీబ్, తన్నీరు రమేషు,జాజుల కోటేశ్వరరావు, దాసరి బాలాజీ, రావినూతల రాజు, కందుకూరు శ్రీనివాస దీక్షితులు, సయ్యద్ జిలాని, పంది నరసింహం,గంధం సన్నీ,జంగిలి థామస్, తానికొండ శీను,షేక్ బికారి, సయ్యద్ సుభాని, పసుపులేటి వెంకటేశ్వర్లు, షేక్ ఆదిల్, జె ఇశ్రాయేలు, బద్దిపూడి రాజేష్ యడ్ల మాధవరెడ్డి,నాగూరు సూరపోగు రాజ శేఖర్ మహిళా నాయకురాలు ,తలారి ప్రసన్నకుమారి,డి. ఆదిలక్ష్మి, బిరుదుల సంధ్యారాణి, రేఖ లక్ష్మీకాంతం ఈశ్వరమ్మ , తదితరులు పాల్గొన్నారు. వార్డు నాయకులు గజమాలలతో దారి పొడవున పూలు వెదజల్లుతూ బాణాసంచి కాల్చి ఘన స్వాగతం పలికారు .మహిళలు మంగళ హారతలు పట్టి విజయోస్తు అని ఆశీర్వదించారు.

## కార్పొరేట్ స్కూల్స్ అండ్ కాలేజీల పైన కొరడా ఏటి ఎప్పుడు ఆర్జేడి వారు

**కార్పొరేట్ స్కూల్స్ పైన.. కాలేజస్ ఫీజులు పై, మీ ఎంక్వయిరీ ఎప్పుడు...?**

**ఫీజుల అధికం.. చదువు శూన్యం**

**మార్పు సాధ్యమా.... మనలో దేశం పట్ల బాధ్యత ఉంటే**

**పాఠశాల,ఇంటర్ ప్రవేశాల లో కార్పొరేట్ల ఇష్టారాజ్యం**

**మురికి కూపలలో, మానసిక ఒత్తిడితో నలిగిపోతున్న చిన్నారులు**

**నిబ్బంధనల ను అమలు చేయాల్సిన అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలకు దాసోహం**

**ప్రశ్నించే, నిలదీసే తత్వం లేని తల్లిదండ్రులు**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ :-ఏప్రిల్ 2 జనసముద్రం న్యూస్ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియక ముందే వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించేశారు... ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల వారు. విద్యను వ్యాపారంగా చేసి ఆఫర్ల పేరుతో ఇప్పుడే అడ్మిషన్ తీసుకుంటే 30 నుండి 50% రాయితీ ఉంటది, భవిష్యత్లో ఎలాంటి అదనపు ఫీజు ఛార్జీలు ఉండవంటూ విద్యార్థినీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు..విద్యా సంవత్సరం ప్రారంభానికి మూడు నెలల ముందే కార్పొరేట్ పాఠశాలలు, ఇంటర్ కళాశాలల వారు ముందస్తు ప్రవేశాలకు తెరలేపాయి. ప్రస్తుతం పదో తరగతి వార్షిక పరీక్ష రాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెబుతూ విద్యార్థులకు సీటు రిజర్వు చేస్తున్నాయి. నిబందనలకు విరుద్ధంగా అడ్మిషన్లు తీసుకుంటున్నా,అడ్మిషన్లు ప్రారంభం అని ప్రచారాలు చేస్తున్న అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది.కార్పొరేట్ కళాశాలలు,పాఠశాలలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, ప్రధాన పట్టణాలతో పాటు పలు ప్రాంతాల్లో పీఆర్ఓలను నియమించుకున్నాయి. వీరు పదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రులను మచ్చిక చేసుకొని ఇంటర్లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. ముందస్తు ప్రవేశాలకు మాత్రమే ఫీజులో రాయితీ ఉంటుందని నమ్మబలుకుతూ కనీసం 60 శాతం ఫీజును ముందే తీసేసుకుంటున్నారు. ఆ మాత్రమైనా చెల్లించకపోతే ఐడీ నెంబర్ రాదని భయపెడుతున్నారు.ఇప్పటికే కొన్ని విద్యాసంస్థలు అడ్మిషన్లు అయిపోయాయి అని బోర్డులు కూడా పెట్టాయి.భారీగా ఫీజు వసూళ్లు..నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు అక్షరాలతో లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. పాఠశాలల్లో ఎల్కేజీకే లక్ష రూపాయల పైన ఫీజు, అడ్మిషన్ ఫీజు 20 వేలు వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా పాఠశాల ఆవరణలోనే పుస్తకాలు యూనిఫామ్, ఇతర స్టేషనరీ వస్తువుల పేరుతో లక్ష వరకు దండుకుంటున్నారు. ఎంపీసీ ,బైపీసీ (ఐఐటీ, నీట్) పేరుతో ఏడాదికి డే స్కాలర్ విద్యార్థికే రూ.90 వేల నుంచి రూ.లక్షన్నర వరకు ఫీజులు నిర్ణయించారు. ఇదే గ్రూప్ విద్యార్థులు ప్రత్యేక క్యాంపస్ హాస్టల్ అని చదువుకోదలిస్తే ఒక్క సంవత్సరానికే రూ.2.50,000 లక్షల వరకు ఖర్చవుతుంది. కొన్ని కళాశాలల్లో రెండు సంవత్సరాల ప్యాకేజీ పేరుతో 6 లక్షల రూపాయలు వసూలు చేస్తున్న వైనం. ఉక్కుపాదం మోపాలి..అడ్మిషన్ల కోసం విద్యా సంవత్సరం ప్రారంభమయ్యాక పాఠశాలల్లో, ఇంటర్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేశాక ప్రవేశాలు తీసుకోవాలి. అంతవరకు ఎలాంటి ప్రచారాలు చేయకూడదు. అడ్మిషన్లు జరపకూడదు. పీఆర్వో ల ద్వారా అడ్మిషన్లు చేసుకోకూడదు. కానీ పాఠశాలల వారు, ఇంటర్ కళాశాలల వారు నిబంధనలను తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థలు అడ్డగోలు ప్రచారానికి తెరలేపుతున్నారు.పలురకాల పేర్లతో, అడ్మిషన్లు ప్రారంభమంటూ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల కళాశాల లకు అనుమతులు మంజూరు చేయడం, ఒకే ప్రాంతం లో పలు పాఠశాలలు కళాశాలల ఏర్పాటుకు, అవి కూడా అపార్ట్మెంట్లలో ఎటు వంటి కనీస వసతులు లేక పోయినా,అనుమతి లేని ప్రాంతాలల్లో విద్యాసంస్థల ను ఏర్పాటు చేసిన,రూల్ ఆఫ్ రిజర్వేషన్లు అమలు చేయకపోయినా పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో , కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న,ఏ స్థాయి అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడరు. వాటిపై చర్యలు తీసుకోలేని స్థితిలో ఉన్నారు..ఇకా తల్లిదండ్రులా... యాజమాన్య లను నిలదీయరు .. అధికారులను ప్రశ్నించరు..కార్పొరేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలు చేస్తున్న విద్యా దోపిడిని అరికట్టాలి.పాఠశాల విద్యాశాఖ, ఇంటర్ బోర్డు అధికారులు పాఠశాలలను, కళాశాలలను తనిఖీ చేసి వారి సౌకర్యాలు, వసూలు చేస్తున్న ఫీజుల వివరాలు తెలుసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను, కళాశాలలను సీజ్ చేయాలి. నిత్యం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై అధికారుల పర్యవేక్షణ ఉంటే వారు నిబంధనలు పాటిస్తారు కానీ అధికారులు చూసి చూడనట్లు అనుకూలంగా వ్యవహరించడం వల్లే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారం, అడ్మిషన్లు నిర్వహిస్తు, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై ఉక్కుపాదం మోపాలి.'డబ్బులు ఊరికినే రావు"తల్లిదండ్రుల లో యాజమాన్యాలను అధికారులను ప్రశ్నించే గుణం నిలదీసే తత్వం రావాలి.... ఆది మార్పుకు నాంది పలకాలి..



## రాజంపేట లో ఘనంగా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ డే

చిట్వేలి జనసముద్రం ఏప్రిల్ 2 అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మండల కేంద్రంలోని 108 సిబ్బంది ఘనంగా మెడికల్ ఎమర్జెన్సీ టెక్నీషియన్ డే ను జరుపుకోవడం జరిగింది 108 సిబ్బంది మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడమే తమ లక్ష్యంగా పనిచేస్తామని సమాజంలో ఎక్కడ ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రజలకు గుర్తొచ్చేది 108 సిబ్బందిని రోగులకు మానవతా దృక్పథంతో సహాయం చేయడం తమకు ఉద్యోగ బాధ్యతలలో భాగంగా పనిచేస్తున్నామని మదర్ తెరిసా తమకు ఆదర్శమని ఆమె చేసిన సేవ ముందు మేము చేసే చాలా చిన్న భాగంగా ఉంటుందని వారు తెలియజేశారు ఎవరికైనా ప్రమాదం జరిగినప్పుడు ఏదైనా ఒక రోగి సీరియస్ పరిస్థితిలో ఉన్నప్పుడు ఫస్ట్ ఎయిడ్ ప్రథమ చికిత్స ఎంత ముఖ్యమో తమకు తెలుసని అందువల్ల ఓర్పుతో సహనముతో ప్రేమతో దయతో వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి సేవ చేస్తామని ఇది తమ ధర్మమని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కే సి బాబు వీర మోహన్. శేఖర్ .సుబ్బరామయ్య. జేవి రమణ రమణారెడ్డి .గోపాల్ రాజు .శేష రామ్. సురేష్ బాబు. నాగ ప్రసాద్ .రవికుమార్. సిద్దయ్య వీరాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు



## వెంకట రాజు పల్లి కి ..చెందిన చంద్రమ్మ ,అనారోగ్యముతో సంజీవిని హాస్పిటల్ లో ఉండగా పరమశించిన "ముక్క సాయి వికాస్ రెడ్డి



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 2 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో చిట్వేల్ మండలం, నగిరిపాడు పంచాయతీ, వెంకట్ రాజు పల్లి వాస్తవ్యులు కూని చంద్రమ్మ, అనారోగ్యం తో సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీ ముక్కారూపానంద రెడ్డి తనయుడు శ్రీ ముక్కా సాయి వికాస్ రెడ్డి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించడం జరిగింది అనంతరం వారి కుటుంబానికి ధైర్యం తెలియచేయడం తో పాటు ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటా అని భరోసానివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూని రాజేష్, కూని లక్ష్మీనారాయణ, కూని ప్రవీణ్, %ణతీ% వి వేణుగోపాల్, సుబ్బరాయుడు,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సాలవ రమణ రాజు, పొలసాని కిరణ్ కుమార్, వంకన శ్రీకాంత్ రెడ్డి, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల్ని కొనసాగిస్తాం మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,ఏప్రిల్,02,(జనసముద్రం న్యూస్)వెల్దండ మండలం కేంద్రంలో ని గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూఅట్టడుగు వర్గాల రాజ్యాన్ని స్థాపించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సర్దార్ పాపన్న గౌడ్ అని అన్నారు,అలాగేసర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని,ఆయన ఆశయాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాలూకా ఉపాధ్యక్షుడు మట్ట మదన్ గౌడ్,తాలూకా యూత్ ఉపాధ్యక్షుడు మట్ట విష్ణు గౌడ్, మట్ట నాగేష్ గౌడు,సుక్క హరినాథ్ గౌడ్,రవి గౌడ్, మట్ట శ్రీను గౌడ్,మట్ట భరత్ గౌడ్,శివ,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.



## MD గౌస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

వెల్దండ,ఏప్రిల్,03(జనసముద్రం న్యూస్)వెల్దండ మండలంలోని రాగాయిపల్లి బస్టాండ్ వద్ద MD గౌస్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ దశరథం గౌడ్,మాజీ సర్పంచ్ రాములు మాట్లాడుతూ ఇటువంటి గొప్ప సేవ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కూడా సామాజిక బాధ్యతగా గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించాలని వారు కోరారు. రాష్ట్రంలో విపరీతమైన ఎండలు వేడిగాళ్లతో సామాన్య ప్రజలకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ద్వారా పాదాచారులకు ఆటో రిక్షా వారికీ విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకి ఈ చలివేంద్రం ద్వారా దాహర్తి తిరుస్తుంది అన్నారు, ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, రాములు,మెండే బాలయ్య తదితరులు పాల్గున్నారు.

## వైసీపీ పాలనపై పల్నాడు ప్రజల్లో పూర్తిస్థాయిలో వ్యతిరేకత కనిపిస్తుంది... జూలకంటి బ్రహ్మారెడ్డి




జనసముద్రంన్యూస్,ఏప్రిల్ 2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం.మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ... పల్నాడు ప్రాంతంలో ఉన్న పెద్ద సమస్య సాగునీరు, త్రాగునీరు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిస్తామని చంద్రబాబు నాయుడు మాతో చెప్పారు. నియోజకవర్గంలో ఉన్న నీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలియజేశారు. అలాగే పల్నాడు ప్రజల పట్ల ప్రతిష్టాత్మకంగా పనిచేస్తామని, రాష్ట్ర అభివృద్ధి కొరకు ఎంతగానో తపించే నాయకుడు మా నాయకుడు అని తెలియజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ విధివిధానాల్లో భాగంగా గ్రామాలలో పర్యటిస్తున్నప్పుడు ప్రజల్లో నుండి మేము అనుకోని రీతిలో మాకు ఆదరణ రావడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మాచర్ల నియోజకవర్గంలో ఉన్న పలు గ్రామాల్లోని ప్రజలు నీటి సమస్యలతో బాధపడుతున్నారని కనికరం కూడా లేకుండా మా నాయకుడు వేయించిన బోర్ నీళ్లు మీరు పట్టుకోవద్దని నిర్మోమాటంగా చెప్పడం బాధాకరమైన విషయమని తెలిపారు. కొన్ని గ్రామాల్లో డబ్బులు ఇచ్చి నీళ్లు కొనుకుంటున్నారని, పంట పొలాల్లోని నీటికి ప్రతి నెలకు 500 రూపాయలు, 600 రూపాయలను చెల్లించి జీవనం కొనసాగిస్తున్నారని తెలియజేశారు. అలాగే మన పలనాడు ప్రాంతంలో విపరీతంగా జరుగుతున్న కల్తీ లిక్కర్ బిజినెస్ ని కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. కల్తీ లిక్కర్ తాగిన ప్రజలు అనారోగ్యం పాలై అనేకమంది బాధపడుతున్నారన్నారు. కొంతమంది అయితే మరణిస్తున్నారని మరి కొందరు పక్షవాతంతో మంచంలో అస్తవ్యస్తత్వకు గురి అయ్యి బాధపడుతున్నారని తెలియజేశారు. నిన్నటి వరకు వైసిపి నాయకుల నియంతన పాలనకు ఎవరు అడ్డు వచ్చినా, ఎవరు ఏం మాట్లాడినా గొడవలు, కొట్లాటలు ,పోలీస్ స్టేషన్లో కేసులు. విపరీతమైన అహంకారంతో కొనసాగిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు పూర్తిస్థాయిలో బుద్ధి చెప్తారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల దృష్ట్యా పల్నాడు అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎంతగానో శ్రమిస్తుందని పల్నాడు ప్రజలు ప్రగాఢంగా నమ్మి మరింత ముందుకు తీసుకెళ్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్ధాంతరంగా నడిరోడ్డుపై ఆగిపోయిన అక్షర స్కూల్ బస్సు

### ఎండ తీవ్రతకు బస్సులోనే సొమ్మసిల్లీ పడుకున్న బాలుడు






మహబూబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్షర స్కూల్ కరస్పాండెంట్ రమేష్ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న గంధంపల్లి అక్షర ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంఫీజులపై ఉన్న శ్రద్ధ కనీస వసతులపై లేకపోయే ప్రైవేట్ స్కూల్లో బస్సులపై ఆరా తీయని ఆర్టీవో, విద్యాశాఖ అధికారులు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల పరిధిలోని గంధంపల్లి అక్షర ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం నాణ్యతలేని బస్సులు నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి. విద్యార్థులంతా అరాపూట బడులు పూర్తయిన తర్వాత ఇంటికి తిరుగు ప్రయాణం అవుతున్న సందర్భంలో హఠాత్తుగా పాఠశాల బస్సు భారీ శబ్దంతో అక్కడికక్కడే నడిరోడ్డుపై నిలిచిపోవడంతో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులను ఒక్కసారిగా భయభ్రాంతులకు గురిచేసింది. బస్సు ఎందుకు ఆగిపోయిందో అర్థం కాక విద్యార్థులంతా ఆందోళన చెందుతూ,అరుపు కేకలతో తీవ్ర రోదనకు గురయ్యారు. అనంతరం బస్సులో ఉన్న విద్యార్థులందరినీ కిందకు దింపి బస్సును పక్కకు నెట్టారు. అప్పటికే మధ్యాహ్నం 3:00 సమయం కావడంతో తీవ్ర ఎండతో ఒత్తిడికి గురైన విద్యార్థి స్పృహ కోల్పోయి బస్సులోనే పడుకున్నాడు.. చుట్టుపక్కన ఉన్న ప్రజలు బస్సుకు ఎందుకు ఇలా జరిగిందని ఆరా తీశారు. అర్ధాంతరంగా నడి రోడ్డుపై బస్సు నిలిచిపోయిందని తెలుసుకున్న గ్రామస్తులు, ఇలాంటి నాణ్యత లేని బస్సులు ఎందుకు తీసుకొస్తున్నారు అదే బస్సులో అంతమంది పిల్లలను ఒక్కసారిగా ఎందుకు కూర్చోబెట్టవలసి వచ్చిందని...? స్పృహ కోల్పోయిన బాలుడికి ఏమైనా జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారని..? పిల్లలకు జరగరానిది ఏదైనా జరుగుతే మీ పాఠశాల యాజమాన్యం బాధ్యత వహిస్తారాని..? గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక జర్నలిస్టులు బస్సు అర్ధాంతరంగా ఎందుకు ఆగిపోయిందని కరెస్పాండెంట్ రమేష్ ని వివరణ అడగ్గా మీకు ఎందుకు చెప్పాలి మీరు ఏమైనా అధికారులు మా బస్సు మా ఇష్టం మీరెవరు అడగడానికి..! అంటూ తనదైన స్టైల్ లో తిట్ల దండకం అందుకున్నారు. అక్షర యాజమాన్యం కరస్పాండెంట్ తీరుని చూసి ప్రజలు ఇదేం సభ్యత సంస్కారం ఒక బాధ్యతహితమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి చిల్లర మల్లర మాటలతో వీధి రౌడీ లాగా మాట్లాడడం చూసి స్థానిక ప్రజలు విస్మయానికి గురయ్యారు. ప్రభుత్వ పాఠశాలను కాదని మంచి విద్య కోసం పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపుతుంటే ఇదే ఆసరాగా చేసుకున్న ప్రైవేటు యాజమాన్యం విద్యార్థుల ఫీజులపై ఉన్న శ్రద్ధ పాఠశాల కనీస వసతులపై ఎందుకు ద్రుష్టి పెట్టడం లేదని విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అర కొర వసతులతో మరియు ఫిట్నెస్ లేని బస్సులతో పిల్లలను ఇబ్బంది పెట్టే ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేశారు



## సర్వాయి పాపన్న ఆశయాలు కొనసాగిస్తాం: హుజురాబాద్ గౌడ సంఘం నాయకులు

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ఏప్రిల్ 02:-కరీంనగర్ జిల్లా హుజరాబాద్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బోనగాని కుమార్ గౌడ సంఘం నాయకులు. తాళ్ల పెల్లి రమేష్,పంజల రామ్ శంకర్,తల్లపెల్లి శ్రీనివాస్, బోనగని ఎల్లయ్య, కక్కెర్ల సారయ్య, పంజాల శ్రీధర్, చీకట్లో సమ్మయ్య, విలసగరం వీరస్వామి, పంజల శ్రీనివాస్, చింత శ్రీనివాస్, కమలాకర్, సురేష్, సదానందం, ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

జనసముద్రం. ప్రతినిధి పి శ్రీనివాస్అమనగల్ పట్టణంలో, బహుజన విప్లవ వీరుడు గోల్కొండ చక్రవర్తి 17వ శతాబ్దంలోనే తెలంగాణలో విప్లవ విత్తనాలు. నాటిన మహావీరుడు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ . 314వ వర్ధంతి సందర్భంగా ఆమనగల్ రాజీవ్ గాంధీ చౌరస్తాలో, పాపన్న గౌడ్ యువజన సంఘం , ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు, నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. కల్వకుర్తి తాలూకా గౌడ సంక్షేమ సంఘం. అధ్యక్షుడు. చుక్క అల్లాజిగౌడ్,ఉపాధ్యక్షులు గంగ రవి గౌడ్, పాల్గొన్ని.. వారు మాట్లాడుతూ.బహుజన విప్లవ కారుడు సర్ధార్ పాపన్న. ఆశయాలని ముందుకు తీసుకొని వెళ్లాలని పిలుపు నిచ్చారు, అలాగే రాష్ట్రం లో గౌడ్స్ కి సమూచిత న్యాయం చేయాలనీ తెలిపారు ..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు.చుక్కనిరంజన్ గౌడ్ .దూసకంటి యాదయ్య గౌడ్ .మున్సిపల్ అధ్యక్షుడు.గజ్జె వెంకటయ్య గౌడ్.గజ్జె రాజేష్ గౌడ్.పల్లే రాజు గౌడ్.అల్లాజీ. కూమార్. నాగయ్య.పరమేష్ .నిరంజన్.మల్లేష్. తదితరులు పాల్గోన్నారు..

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని బి అర్ ఎస్ యూత్ నియోజక వర్గ ఇంచ్చార్జ తొగరు శివకృష్ణ



జన సముద్రం న్యూస్ హుజురాబాద్ ఏప్రిల్ 2: నీళ్ళు అందక వేల ఎకరాల్లో వరి పంట ఎండి పోతొందని ,ఎండిన పంటలకు ఎకరానికి 30 వేల రూపాయల నష్ట పరిహారాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇకనైనా పంటలు ఎండకుండా చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని అన్నారు. రబీ సీజన్ రైతు బంధు డబ్బులు ఇంకా రైతుల ఖాతాల్లో జమ కాలేదని,,కౌలు రైతులకు రైతు బంధు అందజేయాలని కోరారు.ఎన్నికల ముందు వివిధ గారంటీలను ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయాలన్నారు. రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేయాలని,,స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు



## పాపన్న గౌడ్ వర్ధంతిని తెలుగు ప్రజల ఆత్మ గౌరవ దినోత్సవంగా ప్రకటించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రంలో న్యూస్ ఏప్రిల్ 2

పాపన్నగౌడ్ విగ్రహాన్నిపార్లమెంట్,అసెంబ్లీ, ఆవరణలో ఏర్పాటు చేయాలి..ముంజాల రాజేందర్ గౌడ్.భరతమాత ముద్దుబిడ్డ, తెలుగుప్రజల ఆరాధ్యదైవం, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని తెలుగు ప్రజల ఆత్మ గౌరవ దినోత్సవం ప్రభుత్వం ప్రకటించాలని మహబూబాబాద్ జిల్లా గౌడ జనహక్కుల పోరాటసమితి ( మోకుదెబ్బ) జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం పాపన్నగౌడ్ 314వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్ లో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఏడున్నర ఏళ్ళు గోల్కొండ చక్రవర్తిగా కుల, మత, ప్రాంత వివక్ష లేకుండా పరిపాలించిన ఘనత పాపన్న గౌడ్ కు దక్కుతుందని, స్థానిక దొరలు, జామిందారులు, మొగల్ పాలకులకు తలవంచకుండా తన పోరాట పటిమతో తెలంగాణను ఆనాడే పరిపాలన చేసిన మహావీరుడు పాపన్నగౌడ్ అని కొనియాడారు.అలాంటి వీరుని విగ్రహాన్ని దేశ రాజధానిలోని పార్లమెంట్, తెలంగాణ రాష్ట్రం లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెక్రటరేయేట్ లో ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శులు బోడిగే భద్రసేన గౌడ్,ఎస్. సమ్మయ్య గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్న గౌడ్,గౌడ జే ఏ సి కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్,అధికారప్రతినిధి లింగాల వీరభద్రం గౌడ్, గౌరవ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు గ్లూకోస్ ప్యాకెట్ ఓఆర్ఎస్ అందజేత



రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 2 మల్లారెడ్డిపేట విలేజ్ గంభీరావుపేట్ మండల్ రాజన్న సిరిసిల్ల జిల్లా మల్లారెడ్డిపేట విలేజ్ లో ఉపాధి హామీ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ గారు ఉపాధి హామీ కార్మికులకు వేసవి కాలం సందర్భంగా కార్మికులు వడగాలి ఎండ నుంచి ఇబ్బందులకు గురికాకుండాఉపాధి హామీ కార్మికులకు ప్రతి ఒక్కరికి గ్లూకోస్ ప్యాకెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయడం జరిగిందిఉపాధి హామీ కార్మికులు మల్లారెడ్డిపేట ఫీల్డ్ ఆఫీసర్కు సంతోషముతో అభినందనలు తెలియజేయడం జరిగింది ఇకముందు ఉపాధి హామీ కార్మికులకు ఇబ్బందులుకలు గకుండాతగు జాగ్రత్తలు తీసుకోగలరని కోరుతూ సంతోషం వ్యక్త చేశారు



## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం బహుజనులు ముందుండాలి తెలంగాణ ఎంఆర్ పిఎస్,ఎస్ టి ఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ

దామరచర్ల మండలం.ఏప్రిల్ 2.(జనసముద్రం న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో గత 30 సంవత్సరాలుగా ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జాతి పేరును అడ్డంపెట్టుకుని వర్గీకరణ అంశాన్ని లేవనెత్తి మాదిగలను మోసం చేయడం తగదని బిజెపి పార్టీకి వత్తాసు పలకడం దేనికి సంకేతం అని టి ఎంఆర్ పిఎస్ ఎస్ టి ఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ ప్రశ్నించారు.పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని ఉద్దేశించి టి ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపల్లి ఉదయ్ కుమార్ మాదిగ,టి ఎంఆర్ పిఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు పోకల రవి మాదిగ ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో ప్రజా సంఘాల సమావేశానికి టిఎంఆర్పిఎస్ మరియు ఎస్ టి ఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు,ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులను కొమ్ముకాస్తూ అదాని అంబానీలను పెంచి పోషిస్తుందని దేశంలోనే బహుజన అణగారిన కులాలకు రాజ్యాధికారాన్ని దూరం చేస్తూ వివక్షతకు గురిచేశారన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాదిగ ఉప కులాలను అడ్డం పెట్టుకొని ప్రతి ఎన్నికల్లో ప్యాకేజీ సంఘంగా ఎంఆర్ పిఎస్ మారిందన్నారు.మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కుందూరు జానారెడ్డి తనయుడు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి దామరచర్ల మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో భారీ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విధంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని వచ్చే ఎంపీ ఎన్నికలకు బహుజనులు సిద్ధమై బిజెపి పార్టీని ఎండగట్టాలని ఆరోపించారు.ఏది ఏమైనా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగలు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని బహుజనుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు ధీరవత్ మోహన్ నాయక్,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పొదిల శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకారపు గోపాల్,అలంపల్లి వసంత్,నాగు నాయక్,జాను నాయక్,దేవుండ్ల నాగయ్య,గుడి కుంట్ల రాజు,చింతపాకల రవి,రమేష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 2.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండలం కేంద్రానికి చెందిన పడిగేపాటి వెంకట్ రెడ్డి అనారోగ్యంతో మరణించినారు,విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ వారి స్వగృహానికి చేరుకొని వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సభ్యులను పరామర్శించారు,వారి వెంట ఘని షాహిద్ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ షేక్ ఘని షాహిద్,మండల కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజర్ సయ్యద్ ఖాదర్,ఎంఆర్ పిఎస్ నాయకులు సందాల శంభయ్య,సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ మహమ్మద్ సద్దాం ఉన్నారు.



## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన గౌడ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పంజాల జైహింద్ గౌడ్,మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు పోట్టోళ్ల శ్యామ్ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ వైస్ ఎంపిపి కొంతం లింగయ్య గౌడ్,మాజీ ఎంపిటిసిలు బండారు ఆగమయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్,నాయకులు కాసుల సత్యనారాయణ గౌడ్,నారగోని మహేష్ గౌడ్,చెరుకు బాలరాజు గౌడ్,కాసుల రాఘవేందర్ గౌడ్, మరియు గౌడ పెద్దలు, యువకులు,బహుజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటకు రూ.500 బోనస్ తో పాటు నష్టపోయిన రైతులకు రూ. 25 వేల నష్ట పరిహారం ఇవ్వాలని అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే గాంధీ

**రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో ఈ రోజు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ భూపాల్ రెడ్డి కి అన్ని పంటలను రూ. 500 బోనస్తో కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు నష్ట పరిహారం అందించాలని మాజీ మంత్రివర్యులు ,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య,ఎమ్మెల్సీ సురభి వాణి దేవి మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి ఏప్రిల్ 02 జనసముద్రం న్యూస్ ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఎండిన పంటలకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం, అన్ని పంటలను రూ. 500 బోనస్తో కొనుగోలు చేయాలని , పంటలకు నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ లో వినతిపత్రం అందించడం జరిగింది అని ప్రభుత్వ నీటి నిర్వహణ, విద్యుత్ వైఫల్యమే పంట నష్టం అని, కరువును నివారించే ప్రయత్నలు ప్రభుత్వం చేయడం లేదు, దొంగలు పడ్డాక అరు నెల్లకు కుక్కులు మొరిగినట్లుగా ఉంది సర్కారు తీరు అని ఎమ్మెల్యే గాంధీ ధ్వజమెత్తారు. కేసీఆర్ పొలం బాట పట్టకే సర్కారు పంటల విషయంలో కళ్ళు తెరిచింది అని ,బిఆర్ ఎస్ పోరాటాల వల్ల రైతులకు కొంత ఊరట లభించింది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.వడగళ్ళు, ఎండిన పంటలకు ఎకరాకు 25 వెల నష్ట పరిహారం ఇవ్వాలి వంద రోజుల్లో చేస్తానన్న హామీలు వెంటనే అమలు చేయాలి. పంటలకు ఇస్తామన్న బోనస్ యసంగి పంటలకు ఇచ్చి కొనుగోలు చేయాలి,ఎకరాకు 15 వెలు రైతులకు, కౌలు రైతులకు వెంటనే ఇవ్వాలి, అడుగడుగునా రైతులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది అని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్నా లేకున్నా మదెప్పుడు రైతు పక్షమే, రైతుల పక్షాన కేసీఆర్ మాట్లాడితే కాంగ్రెస్ నేతలు ముప్పేట దాడికి దిగుతున్నరు.ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చింది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

## ఉక్కు సంకల్పం నీ హలం, పొలమైతే చెక్కు చెదరని విజయం నీకు ప్రతి ఫలమవుతుంది



జన సముద్రం జమ్మికుంట టౌన్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 2.పరవశం పంచే పండుగ పర్వదినాలెన్నో వస్తుంటాయి, పోతుంటాయి. ఆనందపు సందళ్ళకు అవధులు లేని వేడుకలెన్నో మన మది తలుపును తడుతుంటాయి. తనువుల్లో తొనికిసలాడని ఉల్లాసం, ఉత్సాహపు ఆత్మ బంధువులకు ఆహ్వానం పలుకుతూనే ఉంటాయి. ఇది నిత్య జీవితంలో నిరంతర ప్రక్రియ. కానీ నిర్మలమైన బుద్ధితో ధర్మ మార్గంలో పయనించి, దరహాస జీవనాన్ని సమకూర్చుకునే పనిలో ఎంతమంది విజయం దిశగా అడుగులు వేస్తూ, విధి రాతను తిరగ రాస్తున్నారో తెలిపే క్రమంలో..సిరి సంపదలకు మూలం, స్వర్గ సుఖాలకు సర్వం అయిన అదృష్టాన్ని సొంతం చేసుకునే శ్రమకు మాత్రం ఆమడ దూరం అని ఒట్టేసి బతుకుతారు. కష్టానికి కడు దూరమని ఇట్టే చెబుతారు. పర్వతం లాంటి పట్టుదల మాత్రం పెరగదు. పద్మవ్యూహం లాంటి పిరికితనం మాత్రం విడువదు. ఎటు చూసినా ఏదో తెలియని అయోమయం భయపెడుతుంది. ఏది చేసినా ఎదురు తిరగని అధైర్యం వెంటాడుతుంది. ఇది మనిషి జీవితంలో శక్తి, యుక్తులుండి ఆసక్తి కొరవడిన బతుకుల్లో నిత్య సత్యం.అన్నింట్లోనూ తమ వెనుకబాటుతనానికి కారణమైన చురుకుదనం, చొరవ తీసుకునే గుణాలకు కారాగారం విధించిన నిరాశ, నిస్పృహ, నిర్లిప్తత, అశ్రద్ధ, అప్రయత్నం, అనాశక్తిలపై ఆదిశక్తిలా తిరగబడే ఆశావహ దృక్పదాన్ని ఉసిగొలిపినప్పుడు... లక్ష్య చేధనపై నిర్లక్ష్యం వీడి, కల సాకారంపై కలవరం కనుమరుగై, ఆశయ సాధనపై అంకిత భావం అనంతం చేసే పుస్తకమో, నేస్తమో సమకూరినపుడు, అస్తమానం వారి ద్వారా ప్రశస్తమైన ప్రజ్ఞను హస్తగతం చేసుకుంటూ... విశ్వమంతా విస్తుపోయి, విస్మయానికి గురిచేసే విషయ పరిజ్ఞానంలో దిట్టలుగా మారి నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకున్నప్పుడు నెలకొన్న ఆనందం వెలకట్టలేనిది.హిమోన్నత శిఖరాల అధిరోహణకై ఆరాటంలో నీరసించిన స్థిత ప్రజ్ఞకు స్థిరత్వంతో భరోసా కల్పించినపుడు, ధీరత్వం దరి చేరి దొరతనం దరాతలాన్ని శాసించేందుకు వరంగా మారుతుంది. ఒక మనిషి నిండు పున్నమి లాంటి తన జీవితాన్ని నిర్మించుకోవడం కోసం నిరంతర పోరాటంలో గోరంత గురి తప్పినా...! గతి తప్పుతుంది బతుకు. వీసమంత విసుగు చెందినా...! మూసుకుంటుంది ప్రగతి తలుపు. వేసుకున్న ఒట్టు ప్రకారం వెనకే(రా)సుకున్న పథకాన్ని అమలు చేస్తూ, తన ఉనికిని ధనికుల జాబితాలోకి గొనిపోయేవాడే గొప్పవాడు. తన పుణికిని పూర్తి సామర్థ్యంతో వినియోగించేవాడే విశ్వ విజేత. జోగారావు గొర్లె. 7702966505.పలాస –కాశీబుగ్గ.శ్రీకాకుళం జిల్లా.



## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా జరిపిన మండల గౌడ నాయకులు

ఎల్కతుర్తి ఏప్రిల్ 2 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి బస్టాండ్ కుడలి వద్ద ఓ బి సి మండల అధ్యక్షులు గోడిశాల నరేష్ గొడిశాల రాజన్న గౌడ్ మాజీ సర్పంచ్ గోడిశాల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి పురస్కరించుకొని ఎల్కతుర్తి మండల కేంద్రం లో గల బస్టాండ్ కూడలి వద్ద పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు తంగళ్ళపల్లి రమేష్. ఎస్సీ సెల్ అధ్యక్షులు రత్నాకర్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి సాతూరి ప్రభాకర్. డైరెక్టర్ బుర్ర రవి కుమారు శనిగారపు వెంకటేశు డాక్టర్ రమేష్ ప్రదీప్ గౌడ్ బన్నీ అల్లగొండ రాజు చల్ల మల్లికార్జున్ సాంబరాజు ప్రశాంతు మొదలవు కార్యకర్తలు పాల్గొని ఘన నివాళులర్పించారు



## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

దామరచర్ల మండలం.ఏప్రిల్ 2.(జనసముద్రం న్యూస్):దామరచర్ల గ్రామానికి చెందిన పడిగేపాటి వెంకటరెడ్డి(వయస్సు 69 సంవత్సరాలు)గత కొంతకాలముగా అనారోగ్యంతో బాదపడుతూ స్వర్గస్తులయినారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వారి వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి,కుందూరు వీరకోటిరెడ్డి,అంగోతు హాతీరాం నాయక్,సోము సైదిరెడ్డి,పెద్ద కోటిరెడ్డి,బాల సత్యనారాయణ,నామిరెడ్డి యాదగిరి రెడ్డి,వీరబాబు,పడిగేపాటి శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.



## భారీ వాహనాల రాకపోకలను అనుమతించాలి

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి వచ్చిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు జన్నారం మీదుగా భారీ వాహనాల రాకపోకలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా జన్నారం రహదారి మీదుగా ఆటవిశాఖ భారీ వాహనాల రాకపోకలపై పెట్టడంతో ప్రజలకు వ్యాపారస్తులకు తీవ్ర నష్టం జరుగుతుందని మండల అభివృద్ధి కూడా ఆగిందని ఆంక్షలు ఎత్తివేయాలని మండల ప్రజలు ప్రభుత్వానికి ,ఆటవిశాఖ అధికారులకు అనేక సార్లు విన్నవించిన సమస్య పరిష్కరించటం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు ఆటవిశాఖ అంక్షలు ఎత్తివేయనిచో ఉద్యమ బాట పడుతామని తెలియజేసారు. స్పందించిన ఎమ్మెల్యే కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ తో చరవాణిలో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కరిస్తమని చెప్పటం జరిగింది ఇట్టి కార్యక్రమములో సామాజిక పోరాట సమితి శ్రీరాముల భూమాచారి, బోడ ఓంకారేశ్వర్, కొండపల్లి మహేష్, దాసరి తిరుపతి, అక్బర్,మక్సూద్, సుజిత్, ముబీన్, పాల్గొన్నారు.



## టీజేయు ఆధ్వర్యంలో వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మల్లేశం జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణ పరిధిలోని కిసాన్ నగర్ లో శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం జన్మదిన సందర్భంగా మంగళవారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ,జిల్లా కోశాధికారి బైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి :: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 2ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకంబాధ్యతాయుతంగా, నిబద్ధతతో పిఓ,ఏపిఓ, ఓపిఓలు ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన 2 వ రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని వారికి పి.పి.టి. ద్వారా శిక్షణా తరగతుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఓటింగ్ ప్రారంభం లో తీసుకోవలసిన జాగ్రత్తలు మాక్ పోలింగ్ నిర్వహించే విధానం లో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంభందిత పోలింగ్ అధికారులు ఫామ్ 22 ను క్లుప్తంగా ఒకటికి 10 సార్లు చదివి తప్పులు లేకుండా సరిచూసుకోవాలని అన్నారు ట్రైనింగ్ పొందే అధికారులు సందేహం ఉన్నట్లయితే వారికి మరొకసారి అవగాహన కల్పిస్తామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారుఈ కార్యక్రమంలో ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మాస్టర్ ట్రైనర్లు రాము, మరియు ప్రెసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సభను విజయవంతం చేయండి

**తుక్కుగూడలో జరిగే జన జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి**





జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి(ఏప్రిల్ 02):ఈనెల 6న తుక్కుగూడ లో జరిగే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో కాంగ్రెస్ జన జాతర సభ ఏర్పాట్లను సీఎం రేవంత్ రెడ్డి మధ్యాహ్నం తుక్కుగూడ లోని సభా ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలను జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి వివరించారు. రవాణా, మంచినీరు, పార్కింగ్, భారీకేడ్లు తదితర అంశాలపై ఆయన తగు సూచనలు సలహాలను తెలిపారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో జరిగే ఏఐసీసీ కాంగ్రెస్ కమిటీ మేనిఫెస్టో జన జాతర సభతోని దేశ వ్యాప్తంగా జరిగే పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం తెలంగాణ నుండే పూరించడం జరుగుతుందని ఆయన వివరించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత మిగతా హామీలను నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు తెలంగాణలో ఉన్న రైతులు ఇప్పుడు గుర్తుకు రావడం సంతోషకరమని ఆయన అన్నారు. ఆయన అధికారం కోల్పోగానే పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే 65 లక్షల ఖాతాలలో రైతు బంధు డబ్బులను జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కేసీఆర్ చేసిన పాపాలు ఆయన పిల్లలకు తగిలి ఆయన బిడ్డ జైలుకు పోవడం జరిగిందని అన్నారు. అయినా మీ కుటుంబం పట్ల మాకు సానుభూతి ఉందని అన్నారు. గతంలో మీరు చేసిన పాపాలు మాకు అంటగాడుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో వానలు పడకనే నేడు నీటి ఎద్దడి సం తరించుకుందని అన్నారు. మీ ఖాతాలలో 1500 కోట్ల దోపిడీ జరిగిందని ఆయన అన్నారు. రైతులు, విద్యార్థులకు మేలు జరిగేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని అది జీర్ణించుకోలేకనే కేసీఆర్ కళ్ళు మండుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. దేశంలో రద్దయిన వెయ్యి రూపాయల నోటు మాదిరిగా కేసీఆర్ బతుకు అయ్యిందని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏమైనా కేసీఆర్ కు జాగీరా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రతిపక్షాల గొంతు నొక్కదని ఆయన తెలిపారు. తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తామని ఆయన అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కమిషన్ల దందాలు చేయమని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకే కెసిఆర్ నాటకాలు ఆడుతున్నారని అన్నారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. గత ప్రభుత్వం లెక్క కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు ఫామ్ హౌస్ లో సినిమా వాళ్ళ గెస్ట్ హౌస్ లో పడుకోవడం లేదని ఆయన అన్నారు.తెలంగాణలో పెండింగ్ లో ఉన్న పనుల కోసమే ఢిల్లీకి వెళ్లి రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి, చల్లా వంశీ చంధ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రె డ్డి రంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, మల్ రె డ్డి రామిరెడ్డి, నియోజకవర్గ నాయకులు ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్ రెడ్డి, బడంగ్పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఇంచార్జ్ ఎంపీపీ సునీత అంధ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి నా పట్టా భూమిన సర్వే చేసి తేల్చాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 2 సర్వే చేయడానికి నిర్లక్ష్యం వహిస్తున్న ఏడి పై తక్షణమే చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి సర్వే చేపించి ప్రభుత్వ భూమిని కబ్జాకు గురికాకుండా చూడాలిబోడ రమేష్ నాయక్లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్ 2 -4 -2024 తేదీన మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ భూమిని సర్వే చేపించే ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం గురి కాకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ ను కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కనగల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 551 లో కొంతమంది భూకబ్జా దారులు కబ్జా చేసుకుని చుట్టూ ఫెన్సింగ్ వేసుకుని ఉంటే మరి కొంతమంది ప్రభుత్వ భూములలో విలాసవంతమైన అక్రమ నిర్మాణాలు నిర్మించుకుని లక్షల రూపాయలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు ఈ భూముల విషయంలో గతంలో లంబడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ ఈ గిరిజన జిల్లాలో నిరుపేద గిరిజన కుటుంబాలకు ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం లేని వారికోసం నివాసానికి గుడిసెలు వేసుకోవడానికి వెళ్తే అప్పటి తహసిల్దార్ పదిమంది గిరిజన ఎల్ హెచ్ పి ఎస్ నాయకులపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేయడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులు అదే ఎల్ హెచ్ పి ఎస్ నాయకులపై భూ ఆక్రమణ కింద ట్రస్పాస్ కేసు పెట్టడం జరిగింది కనుక ఈ భూమి ప్రభుత్వ భూమి నా పట్టా భూమిన అని తేలాలంటే సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలని స్థానిక తాసిల్దార్ ను దరఖాస్తు చేసుకోవా వారు అయోమయంలో పడి జిల్లా ఎడి సర్వేయర్ ను సర్వే చేయాలని చెప్పి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటివరకు జిల్లా ఎడి సర్వేయర్ నిర్లక్ష్యం వహిస్తున్నాడు జిల్లా ఎడి సర్వేయర్ ను భూమిని సర్వే చేయాలని చాలాసార్లు కోరగా భూ కబ్జాదారులు ప్రైవేట్ వ్యక్తులు ఇచ్చే మామూళ్లకు ఆశపడి సర్వే చేయడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని వెంటనే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పక్కనగల భూమిని సర్వే చేపించి ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని చుట్టూ ఫెన్సింగ్ వేసుకున్న వారిపై మరియు అక్రమ నిర్మాణాలు నిర్మించుకుని లక్షల రూపాయలు దండుకుంటున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించాలని కోరారు లేని పక్షాన భవిష్యత్తులో లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ నెల్లికుదురు మండల అధ్యక్షుడు జాటోత్ వీరన్న నాయక్ మహబూబాద్ టౌన్ ప్రధాన కార్యదర్శి బోడ రాము నాయక్ మహబూబాద్ మండల ప్రధాన కార్యదర్శి భూక్య హతిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పలువురు నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



దామరచర్ల మండలం.ఏప్రిల్ 2.(జనసముద్రం న్యూస్): దామరచర్ల మండల కేంద్రం నందు వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న పలువురు నాయకులను మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొండారపు చిన కృష్ణయ్య,(వయ్యస్సు 72 సంవత్సరాలు)దామరచర్ల మాజీ సర్పంచ్ ఇంటికి వెళ్లి గత కొంతకాలంగా వారు పెరాలసిస్ తో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు,అనంతరం ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న గణపురపు కృష్ణయ్య,మాజీ ఉపసర్పంచ్ వారిని పరామర్శించి, తదుపరి ఇటీవలే ప్రమాదానికి గురైన బైరం బాలగురువులు వారిని కూడా వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి డాక్టర్లు సూచించిన నియమ నిబంధనలను పాటించి తొందరగా కోలుకోవాలని సూచించారు.వారి వెంట దామరచర్ల జడ్పిటిసి ఆంగోతు లలితా హాతిరాం నాయక్,మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి,సీనియర్ నాయకులు పడిగపాటి పెద్ద కోటిరెడ్డి,దామరచర్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పడిగపాటి శ్రీనివాసరెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కందుల నాగిరెడ్డి, సీనియర్ నాయకులు ధారగాని వెంకటేశ్వర్లు,ఎంపిటిసి సోము సైదిరెడ్డి,ఎంపిటిసి బాల లక్ష్మీ సత్యనారాయణ,బంటు రాము,కూర సైదయ్య తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాగల్ల మోసాల బారిన పడకుండా జిల్లా ప్రజలు జాగ్రత్త వహించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 2 సైబర్ నేరాల నియంత్రణ కోసం పోలీస్ స్టేషన్ వారికి ప్రత్యేక ఫోన్ నంబర్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ.పి.ఎస్. మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐ.పి.ఎస్. మాట్లాడుతూ...పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో జిల్లాలో సైబర్ క్రైమ్ యూనిట్ క్షేత్ర స్థాయిలో పని చేస్తుంది తద్వారా సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ సైబర్ నేర బాదితులకు మెరుగైన సేవలు అందించడానికి సైబర్ వారియర్స్ కి ఒక మొబైల్ ఫోన్ తో పాటు సిమ్ ని ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జరిగే సైబర్ నేరాలను ఏక్కడికక్కడే నియంత్రించేందుకు పోలీస్ స్టేషన్ వారీగా ఈ విభాగాలు కృషి చేస్తాయని తెలిపారు. సైబర్ కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలు సేకరించి నేరస్థులను గుర్తించటం, నేరగాళ్లకు శిక్ష పడేలా చేయడం, బాధితులకు న్యాయం చేయడం అనేది సైబర్ వారియర్స్ చాలెంజ్ గా తీసుకొవాలన్నారు.పోలీస్ శాఖలో నియమితులై పూర్తి స్థాయిలో టెక్నాలజీపై పట్టున్న సిబ్బందిని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించి ప్రజలకు త్వరితగతిన సేవలించేలా ఈ సైబర్ వారియర్స్ ని తయారు చేసినామని తెలిపారు.ఈ సైబర్ వారియర్స్ సైబర్ ఆర్థిక నేరాలు, కంప్యూటర్ వైరస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ చాలెంజెస్, రిస్క్ అండ్ మేనేజ్‌మెంట్, నేషనల్ సైబర్ సెక్యూరిటీ పాలసీ యాక్ట్, కమ్యూనికేషన్ వ్యవస్థ, ఇంటర్‌నెట్ డేటా సెంటర్, నెట్ వర్కింగ్ వ్యవస్థ, నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్, ఇన్ఫర్మేషన్ ఆడిటింగ్ కంప్లైన్స్, ఐవోటీ, క్లిష్టమైన వెబ్ అప్లికేషన్స్, సెక్యూరిటీ రిస్క్, మొబైల్ అప్లికేషన్స్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఇన్ ఈ గవర్నెన్స్, ఇన్సిడెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ తదితరాలపై శిక్షణ ఇచ్చినామని అన్నారు. జిల్లా పరిధిలో 18 పోలీస్ స్టేషన్లో 18 మంది సిబ్బందిని సైబర్ క్రైమ్ నేరాలను పరిష్కరించేందుకు కేటాయించినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్. గారు తెలిపారు. కాబట్టి ప్రజలు సైబర్ నేరాగల్ల మోసాల బారినపడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు.ఎస్పీ జోగుల చెన్నయ్య సైబర్ క్రైమ్ డి.ఎస్.పి.శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ సీఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ కరుణాకర్,సైబర్ వారియర్ కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.పోలీస్ స్టేషన్ ల వారీగా సైబర్ వారియర్స్ ఫోన్ నంబర్స్ కొత్తగూడ - 8712658034కేసముద్రం - 8712658035కురవి -8712658036 మరిపెడ -8712658037 గార్ల -8712658038దంతాలపల్లి-8712658039 పెద్ద వంగర - 8712658040డోర్నకల్ 8712658041సీరోల్ - 871 2658042 గూడూరు - 8712658043నర్సింహాలపేట -8712658044మ హబూ బాబాద్ రూరల్-8712658045నెల్లికుదురు -8712658046చిన్న గూడూరు 871 2658047 తొర్రూర్ -8712 658048బయ్యారం-8712658049గంగారాం 871 265 8050 మహబూబాబాద్ టౌన్ - 8712658051



# మొదటి జన్మదినోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన:జెడ్పీటీసీ ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణానికి చెందిన నాంపల్లి ముత్యాలు మనువడి మొదటి జన్మదినోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన యదాద్రి భువనగిరి జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మెన్ బీబీనగర్ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ గోపాల్,మంగ అశోక్,పోట్ట నవీన్ కుమార్,పింగల్ అన్న సేవాదళ్ సభ్యులు ఎండి.మోయిన్,కాసుల రాఘవేందర్ గౌడ్,తుమ్మల నరసింహారెడ్డి,ఎలుగల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కత్తి నాగబాబు



జనసముద్రం న్యూస్ మునగాల అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల 4. ద్యోగాలు ఇస్తారని 2014లో ఇచ్చిన హామీని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మర్చిపోయి దేశంలో యువకులను మోసం చేశాడని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి నాగబాబు ఎద్దేవా చేశారు మంగళవారం మండల కేంద్రంలోని నరేంద్ర మోడీ నిరుద్యోగులను మోసం చేసిన దానికి ఏట రెండు కోట్ల ఉద్యోగాలు అంటే 10 కోట్ల ఉద్యోగాలు దేశంలో ఇన్నాల్సిన మోడీ ప్రభుత్వం ఇవ్వకుండా. నిర్లక్ష్యం వహించి దేశంలో నిరుద్యోగ రేటు పెరగడానికి కారణమయ్యారన్నారు. ఇవే కాకుండా దేశంలో సంచవలకు కొమ్ముకాస్తూ పేద మధితరగతి వర్గాలపైనఅధిక ధరలు మోపి సామాన్యులు శెట్టి విరిచిన ఘన నరేంద్ర మోడీ ప్రభుత్వం దక్కిందని గడిచిన 10 సంవత్సరాలనుండి నరేంద్ర మోడీ దేశానికి ఏం చేశారు. ప్రజలకు వివరించాలని డిమా చేశారు. ప్రచారాలకు అర్భాటాలకు లక్షల కోట్ల రూపాయలు దృథా చేసి ప్రజాధనాన్ని దుర్యోధన చేస్తున్నారని దేశంలో దస్తుల మీద బీసీల మీద మైనార్టీల పైన మహిళలపై దాడులు జరుగుతున్న నరేంద్ర మోడీ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు దేశ రాష్ట్రపతి మహిళ అయిన రాష్ట్రపతి అనేకసార్లు సరేంద్ర మోడీ అవమానించారని మహిళల పట్ల దళితుల పట్ల నరేంద్ర మోదీకి సిద్ధ శుద్ధి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పి కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ పార్టీనీ అధికారంలో తీసుకురావాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని లేకుంటే కురాలు మతాలు మిధ్య గొడవలు సృష్టించి ప్రజల ప్రజలు కొట్టుడుని స్థితికి తీసుకువస్తారని వారు అన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఘట్కేసర్ గౌడ సంఘం నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా(ఏప్రిల్.02)జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపల్ పరిధి సర్దార్ సర్వాయి పాపన్న చౌరస్తాలో ఏర్పాటుచేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల ముఖ్య అతిథిగా గౌడ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ మరియు ఉట్కురి అశోక్ గౌడ్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు ఆయన ఆశయాలు ముందుకు తీసుకువెళ్లడానికి గౌడ కులస్తులందరూ సహకరించాలని ఈరోజు రాజకీయం చేయాలంటే డబ్బులు ఉంటేనే ఎమ్మెల్యేఎంపీ ఒక సర్పంచి గెలవాలంటే కనీసం 50 లక్షలు కావాలి అని అన్నారు రాజ్యాధికారం కోసం బడుగు బలహీన వర్గాలంతా ఏకం కావాలని మన ఓటు మనమే వేసుకుని రాజ్యాధికారం స్థాపించాలని ప్రతి ఒక్కరూ ఓట్ల ద్వారానే జనాలను సమీకరించుకోవలసిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా అన్నారు.ఈకార్యక్రమంలో ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,సారా శ్రీనివాస్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ బండారి అంజనేయులు గౌడ్,బండ్లగూడ కిషోర్ గౌడ్,నాగరాజ్ గౌడ్,పాండు గౌడ్,కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ మెరుగు నరేష్ గౌడ్,సాయినాథ్ గౌడ్,పాండు గౌడ్,పల్లె మధు గౌడ్,నక్క కృష్ణ గౌడ్, బత్తుల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవ ఆహ్వాన పత్రిక

జన్నారం జన సముద్రం న్యూస్:రాష్ట్రసంత్ మహాన్ తపస్వి బాల బ్రాహ్మాచారి శ్రీ రామారావు మహారాజు విగ్రహ ప్రతిష్టాపనకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాధావత్ పూర్ణ చందర్ నాయక్ కు ఆహ్వాన పత్రిక అందించిన బంజారా నాయకులుజన్నారం మండలం లోని పోన్కల్ తండా రాష్ట్రసంత్ మహాన్ తపస్వి బాల బ్రాహ్మాచారి శ్రీ రామారావు మహారాజు విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవానికీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాధావత్ పూర్ణ చందర్ నాయక్ జన్నారం మండల జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ శ్రీ సంత్ సేవాలాల్ బంజారా సేవాసమాజ్ అభివృద్ధి కమిటీ పత్రిక ఇచ్చి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సందేశ్ నాయక్ ధర్మ నాయక్, దినేష్ నాయక్,రవి నాయక్,జైపాల్ నాయక్, లక్ష్మి రామ్ నాయక్, పొడేటి నరేష్ గౌడ్, జన్నారం మండలం బంజారా నాయకులు , తదితరులు పాల్గొన్నారు